వ్యభిచార ముఠా గుట్టురట్టు

నిర్వాహకులపై పీడీ యాక్టు పెట్టినా.. మారని తీరు

స్టార్ హోటళ్లలో దందా

సిటీబ్యూరో, జూన్ 13 (నమస్తే తెలంగాణ): వ్యభిచార దందా కోసం మహిళల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిపెరుమాళ్ కథనం ప్రకారం.. విజయవాడకు చెందిన కె.సూర్యకుమారి అలియాస్ వర్ష నగరంలోని అమీర్‌పేట మధురానగర్‌లో ఉంటున్నది. తిరుపతికి చెందిన కె.విజయశేఖర్‌రెడ్డితో కలిసి వ్యభిచార దందాను నిర్వహిస్తున్నది. ఇందుకు అర్కజిత్ ముఖర్జీ, వేణుగోపాల్, బాలాజీలను సబ్ ఏజెంట్లుగా నియమించుకున్నారు. సూర్యకుమార్, విజయశేఖర్‌రెడ్డిపై ఇప్పటి వరకు 16 కేసులు నమోదయ్యాయి. 2020లో రాచకొండ పోలీసులు పీడీ యాక్టు కూడా ప్రయోగించారు. అయినా.. తీరు మార్చుకోలేదు. ఏపీ, వెస్ట్ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి యువతులను విజయశేఖర్‌రెడ్డి తన ఏజెంట్ల ద్వారా హైదరాబాద్‌కు రప్పిస్తాడు. హైదరాబాద్‌లోని హోటళ్లు, ఇండ్లల్లో ఆ యువతులకు సూర్యకుమారి ఆశ్రయం కల్పిస్తున్నది. కస్టమర్ల డేటా బేస్‌ను శేఖర్‌రెడ్డి నిర్వహిస్తూ విటులను ఏజెంట్ల ద్వారా ఆకర్షిస్తుంటాడు. విటులు ఎక్కడికి కావాలంటే అక్కడకు యువతులను పంపిస్తారు. వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పంజాగుట్టలోని పార్కు హోటల్‌పై దాడి చేశారు. అందులో కీర్తి తేజ అనే యువకుడిని అదుపులోకి తీసుకొని, యువతిని రెస్క్యూ చేశారు. ప్రధాన సూత్రధారులు, ఇద్దరు సబ్ ఏజెంట్లు, విటుడిని అరెస్ట్ చేసి, రూ.89,500 నగదుతో పాటు ఖరీదైన కార్లు, తదితర సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

SRI SAI VIGNAN BHARATI
JR. & DEGREE COLLEGE FOR WOMEN
Padmarao Nagar - Secunderabad. Ph:040-42621395/ 42620754
B.Com. E/M DEGREE: (Regular- 12,000/- , Computers/ Applications -15,000/-
B.Sc. (M.S.Cs.) - 15,000/-
Inter MPC, BiPC, MEC, CEC
ADMISSIONS ARE OPEN
The End of Education is Character - Baba

శిక్షణ పొందిన అధికారులను అభినందిస్తున్న అటవీ శాఖ ఉన్నతాధికారులు

అటవీ భూములను కాపాడుకుందాం

తెలంగాణ అటవీ అకాడమీ సంచాలకులు ఎస్.జె.ఆషా

కుత్బుల్లాపూర్, జూన్13: అడవులు, అటవీ భూములను సంరక్షించేందుకు అటవీ శాఖ అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని తెలంగాణ అటవీ అకాడమీ సంచాలకులు ఎస్.జె.ఆషా అన్నారు. గురువారం దూలపల్లి తెలంగాణ అటవీ అకాడమీ ఆవరణలో 22వ బ్యాచ్ అటవీ సెక్షన్ అధికారుల ప్రవేశ శిక్షణా కార్యక్రమం జరిగింది. గత ఏడాది డిసెంబర్ 14న ప్రారంభమైన ఆరు నెలల శిక్షణా కార్యక్రమం నేటితో ముగిసింది. శిక్షణ పొందిన సెక్షన్ అధికారులు 16 మందికి శిక్షణ ధ్రువీకరణ పత్రాలు, ఆయా అంశాల్లో ప్రతిభ చూపిన అధికారులకు బంగారు పతకాలను, ప్రతిభా పత్రాలను అందజేశారు. శిక్షణ కార్యక్రమంలో ఐదుగురు గౌరవశ్రేణిలో, మరో 10 మంది అధికారులు ఉన్నత శ్రేణిలో, ఒకరు దిగువ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ అటవీ డివిజన్‌కు చెందిన టి.వినోద్‌కుమార్ అత్యధికంగా ఐదు బంగారు పతకాలను సాధించారు. ఆదిలాబాద్ అటవీ డివిజన్‌కు చెందిన వి.సరిత 3 పతకాలను పొందారు. జి.శ్రీనివాస్ రెండు పతకాలు, ఎస్‌కే నహీదా పర్వీన్, కె.అరిస్టాటిల్, ఎస్.శ్రీకాంత్, పి.మమత ఒక్కొక్కరూ ఒక బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ అటవీ అకాడమీ సంచాలకులు ఎస్.జె. ఆషాతో పాటు సెక్షన్ అధికారుల కోర్స్ డైరెక్టర్ ఎస్.ఎ.నాగినీ భాను మాట్లాడారు.

తెలంగాణ అటవీ అకాడమీలో శిక్షణా కాలంలో వృత్తి సంబంధమైన జ్ఞానాన్ని, మెళుకువలను క్షేత్ర స్థాయిలో అమలు చేసేలా ముందుకు సాగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అటవీ అధికారులు ఎ.కిషన్, జి.రవీందర్, అదనపు సంచాలకులు ఎస్.రమేశ్, సంయుక్త డైరెక్టర్ బి.ప్రవీణ్, డిప్యూటీ డైరెక్టర్ సి.హెచ్. గంగారెడ్డి, వి. ఆంజనేయులు, వి. రామ్మోహన్, ఎస్.ఆర్.సంగీత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న అధికారులు

అత్యున్నత నగరాలతో పీర్జాదిగూడ పోటీ పడుతోంది

కర్ణాటక 5వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ డా. సి.నారాయణ స్వామి

పీర్జాదిగూడలో పర్యటించిన కర్ణాటక 5వ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు

పీర్జాదిగూడ, జూన్ 13: పట్టణ స్థానిక సంస్థలు, పంచాయత్ రాజ్ సంస్థల ఆర్థిక స్థితిగతుల సమీక్ష, విభజన, వనరుల కేటాయింపుపై ఏర్పాటు చేసిన కర్ణాటక 5వ ఫైనాన్స్ కమిషన్ బృందం సభ్యులు గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో పర్యటించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ వెంకట్‌రెడ్డి, కమిషనర్ త్రిలేశ్వర్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్పొరేషన్‌లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సమీకృత వైకుంఠధామం, మినీ ట్యాంక్ బండ్, సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్కు తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా.. అభివృద్ధిలో దేశంలోని అత్యున్నత స్థాయి నగరాలతో పీర్జాదిగూడ పోటీ పడుతున్నదని కర్ణాటక 5వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ చైర్మన్ డా. సి.నారాయణ స్వామి కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూఎల్‌బీ సభ్యులు మహమ్మద్ సనావుల్లా ఐఏఎస్ (మాజీ), ఆర్‌ఎస్ పాండే, వాహబ్‌ఖాన్, జాయింట్ సెక్రటరీ శర్మ, ఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేక్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ శశాంక్

పోలీసులైనా కేసులు నమోదు చేయండి

జిల్లా కలెక్టర్ శశాంక్

చెరువుల పరిరక్షణపై సమావేశం

మియాపూర్, జూన్ 13: చెరువుల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ స్పష్టం చేసారు. విలువైన చెరువు స్థలాలను పోలీసులు సహా ఎవరైనా కబ్జా చేస్తే కఠినంగా వ్యవహరించాలని, వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని చెరువుల పరిరక్షణపై చెరువుల పరిరక్షణ కమిటీ అధికారులు, ఇరిగేషన్, పోలీసు, జీహెచ్ఎంసీ అధికారులతో పాటు జడ్పీ స్నేహ శబరీష్‌తో కలిసి కలెక్టర్ శశాంక్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరిగేషన్, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో చెరువుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేక్ ప్రొటెక్షన్ కమిటీ అధికారులు ప్రతి వారంలో రెండు సార్లు తమ పరిధిలోని చెరువులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. చెరువులకు హద్దులు ఏర్పాటు చేయాలని, కంచెతో ఆక్రమణలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. తమ పరిధిలోని చెరువుల బఫర్, ఎఫ్‌టీఎల్‌లపై ప్రొటెక్షన్ కమిటీ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏదైనా ఘటన జరిగితే వెంటనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. లేక్‌లపై తరచూ సమీక్షలను నిర్వహించాలన్నారు. ఆక్రమణలకు పాల్పడే వారిలో పోలీసులైనా, ప్రభుత్వ శాఖకు చెందిన వారైనా, బిల్డర్లయినా కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువుల పరిరక్షణలో అలసత్వం ప్రదర్శిస్తే సంబంధిత అధికారులైనా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శశాంక్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డీసీలు, లేక్ ప్రొటెక్షన్ కమిటీ అధికారులు, జోన్ పోలీసు అధికారులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

సైబరాబాద్ పరిధిలో ఈనెల 21 వరకు 144 సెక్షన్

సిటీబ్యూరో, జూన్ 13 (నమస్తే తెలంగాణ): సీబీటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 13 నుంచి 21వ తేదీ వరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తూ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల దూరం వరకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని సీపీ తెలిపారు. ఆంక్షల నేపథ్యంలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం, సభలు, సమావేశాలు నిర్వహించడం, ధర్నాలు, రాస్తారోకోలు వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టడం వంటివి నిషేధమన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ మహంతి హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-327846

WATER PROOFING
★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, స్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-333884
★Srinivas Water Proofing Service: Specialist in Walls, Slab Crack Filling, Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 yrs. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-333876

PEST CONTROL
★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-334110

OLD AGE HOME
★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-327838

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334207

GOLD RELEASE
★మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779. NT-327656

ABROAD EDUCATION
★SAT / GRE/ IELTS Coaching at Student's home by 30+ yrs. Exp. Trainer, capable of Teaching both English and Maths. Excellent Scores! WhatsApp: 7337553535. NT-333702

TOURS & TRAVELS
★మహాదేవ టూర్స్: చార్ ధామ్ యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377. NT-339515

PLOT FOR SALE
★101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

PLOT FOR SALE
★Chance Property for Sale in Bandlaguda Jagir 600 Sq.yards, West Face, Urgent Sale. 9063232825. NT-325812
★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873
★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-327828

HOUSE FOR SALE
★Triplex Villas @ Kompally, just 100m away from Main Road, BUA 3200 Sft., Ground + 2 + Pent House, 4BHK, Home Theater, Gym, 2 Car Parkings: 7989823139, 9866809090. NT-327849
★వరంగల్ హైవే @ ఆలేరు టౌన్‌కి అతి సమీపంలో DTCP అప్రూవ్డ్ TLp No. 232/2022/H కేవలం @ 17.90 లక్షలకే indp ఇల్లు కట్టుకోవడానికి అనుకూలమైన స్థలం. స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9030751733. NT-333878

రెసిడెన్షియల్ ప్లాట్లు
★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255. NT-320394

WANTED
★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117
★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు సిబ్బంది కావలెను. *Sales Executives-20 Nos.: Salary + Incentives. *Sales Managers-10 Nos.: Salary + Incentives. *Tele Callers-05 Nos.: Salary + Incentives. Call me: 7842229101, 6303886898. NT-333707
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 90003333255ని సపోర్ట్ చేస్తాము. NT-339516
★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602. NT-327629

WANTED TEACHERS
★Wanted Vice-Principal, Social, English, Bio/ Phy-Science, Maths, P.E.T., Hindi, Comp. for Classes 6th to 10th, English, Science, Social for 1st to 5th Class. Nadergul, Kongarakalan. 8790190846, 8977683579. NT-334144

TEACHERS REQUIRED
★Wanted Trained, & Experienced Teachers to teach upto 7th Class and an Adm. / Comp. Asst. for a New School in Balaji Nagar, Yapral, Sec-Bad. Send CVs to chakrusvn@gmail.com, 9391574284. NT-334223

కావలెను
మహిళా అభివృద్ధి సంఘం (CBO), బృందావన్ నగర్, చంపాపేట్, సరూర్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నందు ORW పోస్టులు ఖాళీగా ఉన్నాయి. MAS-CBO ORW రిక్రూట్‌మెంట్‌లు కోరుచున్నది. Positions: 05, Job Role: Out reach Worker, Qualification: 10th to Inter, Salary: 10,500/-, Travel Allowance: 1,500/-. సంప్రదించు వివరాలు: Mail ID: mashyd01@gmail.com. Ph.No.: 9553992916/ 9849184004

CHANGE OF NAME
★I, RAJASHAKER REDDY KONDAKALLA, R/o. H.No. 3-4-174/12/A, Kantha Reddy Nagar, Attapur, Ranga Reddy-500 048. Changed My Name as RAJASHEKAR REDDY KONDAKALLA, S/o. Krishna Reddy Kondakalla. NT-333713
★I, KOLACHALAM SREENANDA, Daughter of Kolachalam Raghupathy, Aged 21 years, like to declare that I have Changed My Name from KOLACHALAM SIRI to KOLACHALAM SREENANDA as per Aadhar. NT-325811

LOST
★I, VIJAYETHA AGARWAL, W/o. Ajay Sarawagi, R/o. H.No. 5-2, Road No. 1, Krishna Nagar Colony, A.P.H.B. Moulali, Medchal-500 040, have Lost My Originals Passport No: F-5195253, issued on 10 Oct., 2005 and valid upto 09 Oct., 2015 on 03 June, 2024, while travelling from My House Moulali to Miyapur Hyd. My Passport missed. If any found, please Call: 91773 98807. NT-327664
★I, DUGINI MANOJ, R/o. H.No. 1-2-288/3, Gaganmahal Road, Domalguda, Himayath Nagar, Hyderabad-500 029, T.S., have Lost My Daughter DUGINI HARI PRIYA Passport bearing No. X9532340, while travelling from Domalguda to Ashok Nagar. If anybody found, please Call: 7075011111. NT-97609
★I, NIMMANAGOTI SREENU, S/o. N.Jojaiah, R/o. P.No. 34, Satyanagar Colony, Road No. 2, Kuntloor Road, Hayathnagar, Ranga Reddy, T.G. I have Lost My Original Passport bearing No: G3234376 while travelling from Hayathnagar Xerox Shop to Satyanagar Colony by Auto on 03-06-2024. If anybody found, Call: 9885786365. NT-333885
★I, SURAPARAJU LAXMI TAJ, W/o. Late Suraparaju Venugopal Rao, R/o. Hyd., have Lost Original Passport bearing No. R6884221 while travelling from Malakpet to Kachiguda on 26-03-2024. If anybody found, pls. Contact: 9397392396. NT-325813

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు అవసరమైన సమాచారం కొరకు సులభమైన మార్గం... మరియు "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-
మరిన్ని వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #1-2-603, 1/7, 8 & 9, Krishnaparam, Rd. No.19, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202 | అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోషనగర్ : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఈ నెల 16న యూపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష

జిల్లాలో 99 పరీక్ష కేంద్రాలు

పరీక్ష రాయనున్న 45,153 మంది అభ్యర్థులు

ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్ అనుదీప్

సిటీబ్యూరో, జూన్ 13 (నమస్తే తెలంగాణ): ఈనెల 16న (ఆదివారం) జరగబోయే యూపీఎస్‌సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను సాఫీగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయంలో గురువారం యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 99 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 45,153 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని వివరించారు.

జూన్ 16న పేపర్ 1 ఉదయం 9.30 గంటల నుంచి ఉదయం 11.30 గంటల వరకు, పేపర్ 2 మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. యూపీఎస్సీ నిబంధనల ప్రకారం పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, యూపీఎస్సీ డిప్యూటీ సెక్రటరీ శేలేశ్ గౌతం, డీఆర్ఓ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న బంగారం పట్టివేత

శంషాబాద్ రూరల్, జూన్ 13: అక్రమంగా తరలిస్తున్న 688 గ్రాముల బంగారాన్ని గురువారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు సీజ్ చేశారు. కస్టమ్స్ అధికారుల కథనం ప్రకారం.. దుబాయ్, రియాద్ దేశాల నుంచి వచ్చిన నాలుగు ప్రయాణికులపై అనుమానం వచ్చి.. అధికారులు తనిఖీలు చేయగా, వారి వద్ద 24 క్యారెట్లు బంగారం కడ్డీలు, చైన్‌లు బయటపడ్డాయి. వాటిని సీజ్ చేశారు. పట్టుబడిన బంగారం 688 గ్రాములు ఉందన్నారు. ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు వివరించారు.

వరాల పెద్ద రామచంద్రంకు అవార్డు

సిటీబ్యూరో, జూన్ 13 (నమస్తే తెలంగాణ): చింతపల్లి మండలంలోని కుర్మపల్లి గ్రామానికి చెందిన వరాల పెద్ద రామచంద్రం యాదవ్ ఈనెల 10న మహారాష్ట్రలో జరిగిన వెస్టన్ ఇండియన్ కాన్ఫరెన్స్‌లో జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ జాతీయ అవార్డు అందుకున్నారు. 50 ఏండ్లుగా సామాజిక సేవ చేసినందుకు ఈ అవార్డును అందించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ.. అవార్డు అందించిన బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవ చేయడంలోనే తనకు సంతృప్తిగా ఉన్నదని చెప్పారు.

బహిరంగ ప్రకటన
(గౌరవనీయ NCLT హైదరాబాద్ వారి 10-06-2024 తేదీ నాటి ఉత్తర్వులను అనుసరించి)
PSR ఎలికాన్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క పర్సనల్ గ్యారంటార్ శ్రీమతి పోకూరి సౌజన్యకు గమనిక

1	పర్సనల్ గ్యారంటార్ పేరు	శ్రీమతి పోకూరి సౌజన్య
2.	తండ్రి/భర్త పేరు	శ్రీ పోకూరి శ్రీనివాస రావు
3	పర్సనల్ గ్యారంటార్ చిరునామా	ఇం.నెం. 8-3-22, ఫ్లాట్ నెం. 502, ధ్రువ-02, శ్రీనివాస గ్రామం, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-500 045.
4	బ్యాంక్రప్టసీ ప్రొసీడింగ్స్ కోరుతూ PIRP మరియు IA ఉత్తర్వుల వివరాలు	CP(IB) No. 319/95/HDB/2022 IA (IBC) 1131/2024
5	దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా	చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500 001. brmgr1508@mahabank.co.in
6.	నోటీస్: ఇందులో తెలిపిన సదరు పర్సనల్ గ్యారంటార్ IBC, 2016లోని సెక్షన్ 105 క్రింద పర్సనల్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ క్రింద తిరిగి చెల్లింపు ప్రణాళికను దాఖలు చేయుటలో విఫలమయ్యారని తెలియజేయడమైనది, పర్యవసానంగా సదరు రుణదాత/దరఖాస్తుదారు పర్సనల్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌ను ముగించాలని మరియు బ్యాంక్రప్టసీ ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించాలని కోరారు. గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT), హైదరాబాద్ ఈ ప్రకటనను ప్రచురించాలని ఆదేశించినది. ఇందునిమిత్తం ఈ ప్రకటన జారీ చేయడమైనది.	

తేది: 14-06-2024 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ | బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, హైదరాబాద్.

RBL BANK — RBL బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 1వ లేన్, షాహుపురి, కొల్హాపూర్-416001.
ప్రాంతీయ కార్యాలయం: హంసాలయ బిల్డింగ్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, 15, బరఖాంబ రోడ్, న్యూ ఢిల్లీ-110001.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (SARFAESI చట్టం, 2002 క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("SARFAESI చట్టం") క్రింద బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9 క్రింద దిగువ తెలిపిన మొత్తం రుణ బకాయిలు రాబట్టుకొనుట కొరకు, RBL బ్యాంక్ లిమిటెడ్ ("సెక్యూర్డ్ క్రెడిటార్/బ్యాంక్")కు తనఖా పెట్టిన/తాకట్టుపెట్టిన, దిగువ వివరించిన విధంగా రూల్స్‌తో చదువబడే SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు అనగా ఆస్తి 1 మరియు ఆస్తి 2 (ఉమ్మడిగా "ఆస్తులు" గా చదువుకోవలెను) "ఎక్కడ ఎలా ఉన్నదు అక్కడ అలా", "ఏది ఉంటే అది", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "రికోర్స్ లేని" ప్రాతిపదికన 19-07-2024వ తేదీన దిగువ ఇ-వేలం షెడ్యూల్ ప్రకారం బిడ్లు కోరుతూ విక్రయించబడతాయని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత, హామీదారు(లు) & తనఖాదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత, తనఖాదారు మరియు హామీదారు (లు) పేరు	ఆస్తి వివరాలు	SARFAESI చట్టం క్రింద డిమాండ్, స్వాధీనత & అమ్మకం ప్రకటన తేది / మొత్తం రుణ బకాయిలు మరియు ప్రస్తుత బ్యాంక్ గ్యారంటీ వివరాలు	తనిఖీ తేది మరియు సమయం	రిజర్వు ధర / బయానా / బిడ్ పెంపుదల మొత్తం	ఇ-వేలం తేది మరియు సమయం	బయానా & డాక్యుమెంట్లతో పాటు బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది	అధీకృత అధికారి పేరు/ఫోన్ సం. /ఇ-మెయిల్ ఐడి
1) M/s. చాముండి కన్‌స్ట్రక్షన్ (దాని పార్ట్‌నర్స్ ద్వారా) శ్రీ ఎం. న